# ఇంజినీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ ప్రారంభం..

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్ ఇంజినీరింగ్ మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్ శుక్రవారం ప్రారంభమయ్యింది. తొలిరోజు 42,045 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ నెల 28 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశముండగా, 22 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడుతారు. ఈ నెల 25 నుంచి జూలై 1 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. ఈ నెల 10లోగా సీట్లు కేటాయిస్తామని సాంకేతిక విద్యాశాఖ కమిషన్ శ్రీదేవసేన తెలిపారు.

## తొలి విడత ప్రశాంతం

- ఈసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్
- 12 వేల మంది హాజరు



జేఎన్‌టీయూ హెల్ప్‌లైన్ కేంద్రంలో ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న డైరెక్టర్ బాలునాయక్, ఇతర ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): బీటెక్ లేటరల్ ఎంట్రీ ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్ ర్యాంకర్లకు తొలివిడత ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాల్లో మొత్తం 12 వేల మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను పూర్తి చేయించుకున్నారు. 21 వరకు అభ్యర్థులు తమకు నచ్చిన కాలేజీలు/కోర్సులకు ఆప్షన్లు ఇచ్చుకోవాలని, 24లోగా తొలివిడత సీట్ల కేటాయింపు చేస్తామని సాంకేతిక విద్యామండలి అధికారులు వెల్లడించారు. చివరిరోజున జేఎన్‌టీయూ హెల్ప్‌లైన్ కేంద్రంలో వెరిఫికేషన్‌కు 287మంది అభ్యర్థులు హాజరైనట్లు అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు.

## విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపించాలి

హైదర్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమితులైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, రెక్టార్ దామోదరంను మేరా యువభారత్ సభ్యుడు కుమార్‌యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. వర్సిటీలో చదువుకునే విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపించేలా కృషిచేయాలని, జేఎన్‌టీయూలో ఆకతాయిలకు తావివ్వకుండా విద్యార్థుల మధ్య గొడవలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, క్రీడల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తే క్రమశిక్షణ ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌డీ స్కాలర్లు రామకృష్ణ, విక్రాంత్, యువజన నాయకులు సన్నీ, జైరాం, సాయిరాం, నాగరాజు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌వో, బీఎల్ఏలకు కార్యశాల




కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఆడిటోరియంలో శుక్రవారం కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలోని బీఎల్‌వో, బీఎల్ఏ, సూపర్‌వైజర్లకు అధికారులు కార్యశాల నిర్వహించారు. ఈ నెల 15 నుంచి జరగనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై(సర్) అవగాహన కల్పించారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎల్ఏ) హాజరు కావడంతో వారికున్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్ కార్యక్రమం షెడ్యూల్ ప్రకటించారు. ఎటువంటి అనుమానాలున్నా నేరుగా అడగొచ్చని వారికి సూచించారు. ఈ సందర్భంగా పలు అనుమానాలను పలువురు బీఎల్ఏలు అడిగి తెలుసుకున్నారు. ఏఎంసీలు శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో దేశానికే ఆదర్శంగా నిలువాలి: గవర్నర్

హైదరాబాద్, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలువాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి శుక్రవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏరోస్పేస్, డిఫెన్స్, మారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ గవర్నెన్స్, లైఫ్‌సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెట్టామని బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. ఈ కోర్సులను సమర్థవంతంగా అమలుచేయాలని గవర్నర్ సూచించారు.

...ంభించండి

...శుక్లా



గుర్తింపుతో
అంతర్జాతీయంగా పెరగనున్న
బ్రాండ్, ర్యాంకింగ్ మెరుగుదల
కోసం అవకాశాలు
గుర్తింపు పత్రాలు స్వీకరిస్తున్న

## ఓయూకు ప్రత్యేక గుర్తింపు





## Governor backs ... overhaul in T...

**Emphasises on skill-based, future-rea...**

HANS NEWS SERVICE
HYDERABAD

GOVERNOR and Chancellor of State Universities Shiv Pratap Shukla has directed the Telangana Council of Higher Education to ensure the rollout of newly designed, future-ready academic programmes across all state universities from the 2026–27 academic year.

Technology, ... growth don... plained that t... were develop... the National ... icy 2020, nat... global acade... and evolvin... quirements.

These programmes have been designed keeping in view national priorities, industry requirements, and

other stakeholders. \

Shiv Pratap Shukla stressed the need to effectively implement these programmes across universities and col-